
మహాలక్ష్మి దేవీ అలంకరణలో..


దుర్గాభవానీకి రూ.2 లక్షలతో అలంకరణ



లక్ష్మీదేవి అలంకరణలో ..


ఈస్ట్ ఆనంద్‌బాగ్‌లో జ్ఞానసరస్వతీదేవి


గోకుల్‌నగర్ ఊర పోచమ్మ ఆలయంలో..

మహాలక్ష్మీ నమోస్తుతే

ఉప్పల్, మల్కాజిగిరి జోన్ పరిధిలో అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం పలుచోట్ల అన్నప్రసాద వితరణ, కుంకుమార్చనలతో ఆలయాలు ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. మహాలక్ష్మిని కరెన్సీ నోట్లతో ప్రత్యేకంగా అలంకరించడంతో పాటు కాయిన్లకు వేలంపాట చేపట్టారు. చిన్నారులకు కన్యాపూజ నిర్వహించారు.

– ఉప్పల్, మల్కాజిగిరి జోన్ బృందం.


గురుబాలభక్త బృందం పూజల్లో ఎంపీ ఈటల రాజేందర్


హెచ్‌బీకాలనీలో ఎమ్మెల్యే బండారి , కార్పొరేటర్ ప్రభుదాస్


అశోక్‌నగర్‌లో కమిటీ ప్రతినిధులు


అన్నదానం చేస్తున్న బీజేపీ ఎంబీసీ చైర్మన్ రవీందర్


మేడిపల్లిలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు వజ్రేష్‌యాదవ్


న్యూవిద్యానగర్ నవదుర్గా అసోసియేషన్ కన్యాపూజలో..


జ్యోతినగర్‌లో కాయిన్స్ వేలంపాటలో భక్తులు


ఓల్డ్ రామంతాపూర్ మహంకాళి ఆలయంలో కుంకుమార్చన


ఎండోమెంట్ కాలనీలో లక్ష్మీదేవిగా


గోకుల్‌నగర్ ఆలయంలో హోమం


కుషాయిగూడలో అన్నప్రసాద వితరణలో ..

ఆటోస్టాండ్‌ను ఏర్పాటు చేయండి


ఎంపీ ఈటలకు వినతిపత్రం ఇస్తున్న యూనియన్ సభ్యులు

కుషాయిగూడ: చర్లపల్లి రైల్వే టర్మినల్‌లో ఆటోస్టాండ్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ.. మంగళవారం కాప్రా సర్కిల్ ఆటో యూనియన్ నాయకులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉచిత బస్సులతో ఇప్పటికే ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ చాలీచాలని జీవితాలు గడుపుతున్నామని ఎంపీకి తెలిపారు. సర్కిల్ పరిధిలోని ఆటోలు నిలిపేందుకు అనువుగా ఆటోస్టాండ్ ఏర్పాటు చేయించి చతికిలపడ్డ ఆటో డ్రైవర్లకు చేయూతనివ్వాలని కోరారు. ఈ విషయాన్ని రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌టీయూ ఆటో యూనియన్ నాయకులతో పాటు కాప్రా సర్కిల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు రామాంజనేయులు, గోపాల్‌నాయక్, రమేష్, నరేష్, జయరాజ్, శ్రీనివాస్, నర్సింగ్ నాయక్, లక్ష్మీనారాయణ, శ్రీను, అనీల్, బాలకృష్ణ, సుమన్, సాయికిరణ్, రవి, స్వామి, దాసు, వెంకటేష్, ప్రభాకర్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

నియామకం


రాజేశ్వర్


జగన్‌యాదవ్

రామంతాపూర్ : ప్రధాన రహదారిలో దసరా పర్వదినం సందర్భంగా శనివారం సాయంత్రం రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్, బీజేపీ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించే రావణ సంహార దహన మేళా చైర్మన్‌గా బుర్ర రాజేశ్వర్, అధ్యక్షుడిగా వల్లపు జగన్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన సమావేశంలో వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు



గౌతంనగర్: ఓల్డ్ మిర్జాలగూడలో వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. మంగళవారం ఉదయం నుంచి ధ్వజారోహణం, అగ్నిప్రతిష్ఠ, ఉత్సవస్వామి అభిషేకం, హోమం, డోలోత్సవం నిర్వహించారు. ఆంజనేయ సేవా భక్త బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో ఘర్షణ !

- అర్ధరాత్రి దాటకా రాళ్లు, కర్రలతో దాడులు
- భయాందోళనకు గురైన ప్రజలు

కుషాయిగూడ: మద్యం మత్తులో ఇద్దరు యువకులు గొడవ పడిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. రాళ్లు, కర్రలతో పరస్పరం దాడులు చేసుకుని రక్తసిక్తమై రోడ్డుపై పడిపోయారు. భయాందోళనలకు గురైన శివసాయినగర్ కాలనీవాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఇన్‌స్పెక్టర్ అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం.. విజయవాడకు చెందిన ఎస్‌కే షరీఫ్, ఎండీ షరీఫ్, ప్రేమ్‌కుమార్, సాయికిరణ్‌లు వరుసకు సోదరులు. రెండు నెలల క్రితమే బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి శివసాయినగర్‌లో నివాసం ఉంటూ డీమార్ట్‌లో డ్రైవర్లుగా పనిచేస్తున్నారు. ఎండీ షరీఫ్ తల్లి దుర్గ, కరిముల్లా అనే వ్యక్తిని వివాహం చేసుకుంది. ఆమె భర్త సోదరుడి కుమారుడు ఎస్ కే షరీఫ్ కాగా దుర్గ చెల్లెలు బుజ్జి కుమారులు ప్రేమ్‌కుమార్, సాయికిరణ్‌లు. దుర్గ కుమారుడితో కలిసి ఉంటుండగా.. మిగిలిన వారు వేరేచోట అద్దెకు ఉంటున్నారు. కాగా సోమవారం వీరందరికి జీతాలు రావడంతో పార్టీ చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. దుర్గ పనిమీద విజయవాడకు వెళ్లింది. దీంతో నలుగురు కలిసి అర్ధరాత్రి వరకు పూటుగా మద్యం తాగారు. తాగిన మత్తులో ఎస్‌కే షరీఫ్, సాయికిరణ్‌లు సిగరెట్ కోసం బయటకు వచ్చారు. కుటుంబ విషయంలో ఇద్దరి మధ్య చోటు చేసుకున్న ఘర్షణ కాస్తా దాడులకు దారి తీసింది. ఒకరిపై ఒకరు ఇటుకలు, కర్రలతో దాడులు చేసుకుని తీవ్రంగా గాయపడ్డారు. కాలనీవాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారిని చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ అంజయ్య తెలిపారు.


రోడ్డుపై పడిపోయిన ఎస్‌కే షరీఫ్, సాయికిరణ్‌లు

వ్యక్తి ఆత్మహత్య


జయంత్‌కుమార్ (ఫైల్)

మల్కాజిగిరి: ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మల్కాజిగిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సునీల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గోపాల్‌నగర్‌కు చెందిన కొంకి జయంత్‌కుమార్ (50) మద్యానికి బానిసై గత కొంతకాలంగా ఇంటి వద్దే ఉంటున్నాడు. కాగా ఈనెల 8న ఉదయం గౌతంనగర్‌లో ఉంటున్న తల్లి వద్దకు వెళ్లొస్తానని భార్య దేవీతో చెప్పాడు. కొద్దిసేపటి తర్వాత తన భర్త పెరట్లోని సపోట చెట్టుకు ఉరేసుకున్నాడని తల్లి భార్యకు ఫోన్ చేసి చెప్పింది. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న ఆమె పోలీసులకు సమాచారం ఇచ్చింది. భర్త మద్యానికి బానిసై మానసిక స్థితి సరిగ్గా లేనందునే ఆత్మహత్య చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలి


శేషగిరిరావు

మేడిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఉద్యోగులకు దసరా పండుగను పరిగణలోకి తీసుకుని పండుగ లోపు జీతాలు చెల్లించి న్యాయం చేయాలని బీజేపీ బిల్డర్ సెల్ కన్వీనర్ పాలకుర్తి శేషగిరిరావు ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ఉద్యోగులకు కొన్ని నెలలుగా వేతనాలు సకాలంలో అందక సతమతమౌతున్నారన్నారు. ఈసారైనా వేతనాలు సకాలంలో చెల్లించి వారి కుటుంబాల్లో దసరా పండుగను సంతోషంగా నిర్వహించుకునేందుకు ప్రభుత్వం కృషి చేసి వెంటనే పూర్తి వేతనాలను చెల్లించి ఆదుకోవాలని కోరారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

ఉప్పల్: బాల్య వివాహాలను అరకట్టే విధంగా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అశ్రిత ఎన్జీఓ సంస్థ ప్రతినిధి ఎస్. పద్మ అన్నారు. మంగళవారం ఉప్పల్ కూరగాయల మార్కెట్‌లో 'బాల్యవివాహాలను అరికడదాం' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను ప్రజలకు తెలియజెప్పారు. కనీస వయస్సులో మాత్రమే పెళ్లి చేయాలని సూచించారు. ఏఎస్సైలు అమరేందర్‌రెడ్డి, వెంకటరెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సీపీఎం పార్టీ నేతలు ఉర్మిళ, బాలమని, వెంకటేష్, సురేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఉప్పల్ మార్కెట్‌లో అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్లాస్టిక్ వినియోగంపై ఆకస్మిక తనిఖీలు


దుకాణదారుడికి జరిమానా విధిస్తున్న మున్సిపల్ అధికారులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వాణిజ్యసముదాయాల్లో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై ఆకస్మిక తనిఖీలను నిర్వహించాలని కమిషనర్ త్రిలేశ్వర్‌రావు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బాలమురళి ఆధ్వర్యంలో పలు వాణిజ్య సముదాయాల్లో తనిఖీలు నిర్వహించారు. నిషేధిత ప్లాస్టిక్ వాడుతున్న దుకాణ యజమానులకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు మాట్లాడుతూ.. పీర్జాదిగూడ నగర పాలక సంస్థ పరిధిలోని వాణిజ్య సముదాయాల యజమానులందరూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధానికి సహకరించాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

అభివృద్ధి పనుల పరిశీలన


సీసీరోడ్డు పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి

మౌలాలి : వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని కాకతీయనగర్ మెయిన్ రోడ్డు రూ.70 లక్షలతో మంజూరైన సీసీరోడ్డు పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ రాజ్యలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతేడాది నుంచి సీసీరోడ్డు లేక ఇబ్బంది పడుతున్న కాలనీవాసుల కోరిక మేరకు సీసీరోడ్డు వేయించామన్నారు. వినాయక్‌నగర్ డివిజన్‌లో దశలవారీగా అన్ని సీసీరోడ్లు నిర్మిస్తామని, సీసీరోడ్డు పనులను ఎలాంటి జాప్యం లేకుండా త్వరగా పూర్తిచేసి కాలనీవాసులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. వినాయక్‌నగర్ డివిజన్ పరిధిలోని ప్రతికాలనీ, బస్తీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలతో డివిజన్ అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతామన్నారు. బల్దియా ఏఈ సత్యలక్ష్మి, క్వాలిటీ కంట్రోల్ డీఈ రాజ్యలక్ష్మి, వర్క్ ఇన్‌స్పెక్టర్ సాగర్, వెంకటేష్, బీజేపీ డివిజన్ అధ్యక్షుడు ఓంప్రకాష్, సాయి, సురేష్, జగదీష్‌చారి, సోమనాథ్ చారి, వెంకటేష్, రమేష్, బస్తీ ప్రజలు ప్రభాకర్, ఆనంద్‌లు పాల్గొన్నారు.





'తప్పుడు పత్రాలతో భూ కబ్జాకు యత్నం'

మాజీద్ షరీఫ్ ఆరోపణ

మౌలాలి: తమ పూర్వీకుల ఆస్తిని తమ పేరుపై నమోదు చేయాలని, దానిని కబ్జాకు యత్నించిన వారిని కఠినంగా శిక్షించాలని అత్తాపూర్‌కు చెందిన మాజీద్ షరీఫ్ ప్రభుత్వాన్ని కోరారు. మౌలాలిలో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఉప్పరిగూడలోని 'మద్దత్‌ఏ మాష్ దర్గా' నిర్వహణకు సయ్యద్ రజా అలీ హుస్సేనికి నిజాం ముంతాజ్ (ఉత్తర్వులు) ఇచ్చారని, ఆయన నుంచి తమ అమ్మమ్మ యూసుఫ్‌బేగంకు 1966లో హైకోర్టు ద్వారా తమకు ఆర్టీసీకాలనీలోని సర్వే నెంబర్ 398, 399, 409ల 315 ఎకరాల భూమిపై హక్కులు వచ్చినట్లు తెలిపారు. 1990లో నాటి కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ ఉత్తర్వులు ఇచ్చిన రెవెన్యూ (పహాని)లో నమోదు చేయలేదని, దీంతో తప్పుడు పత్రాలతో సూర్యనారాయణరెడ్డి 19 ఎకరాలు కబ్జా చేసేందుకు యత్నించినట్లు ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు.

తీరొక్క పూలతో బతుకమ్మ సంబురం



ఉప్పల్: ఉప్పల్ ప్రాథమిక వైద్య కేంద్రాన్ని మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వైద్యాధికారి డా. రఘునాథ్ స్వామి ఆశావర్కర్లతో ఆడిపాడి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వైద్యకేంద్రం డా. సౌశీల్య, బోగ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.


నాచారం ఈఎస్‌ఐ ఆసుపత్రిలో..

మల్లాపూర్: తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ పండుగ వేడుకలను నాచారం ఈఎస్‌ఐ ఆస్పత్రిలో తెలంగాణ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు ఆడి పాడుతూ సందడి చేశారు.

ఆకట్టుకున్న కూచిపూడి నృత్య ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో అడపా భరణి శిష్యబృందం చే నిర్వహించిన కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. గజాననా, జయలక్ష్మి, వరలక్ష్మి, కంజదళాయతాక్షి, శివాష్టకం, జతిస్వరం తదితర అంశాలను కళాకారులు ప్రదర్శించి మెప్పించారు. బతుకమ్మ సంబరాలు సైతం ఘనంగా జరిగాయి.

బీజేపీ సభ్యత్వ నమోదుకు విశేష స్పందన

మల్లాపూర్: బీజేపీ సభ్యత్వ నమోదుకు కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి అన్నారు. మంగళవారం నాచారం డివిజన్ మహిళా అధ్యక్షురాలు మంజులవాణి ఆధ్వర్యంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. సభ్యత్వాలను పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పాలనలో దేశం అగ్రదేశాల సరసన నిలిచిందని, మోదీతోనే దేశం సుభీక్షంగా ఉంటుందన్నారు. డివిజన్ అధ్యక్షులు మల్కా ప్రకాష్, జిల్లా నాయకులు రాగిరి మోహన్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


సభ్యత్వాన్ని అందజేస్తున్న రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు శిల్పారెడ్డి